నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,4 డిసెంబర్ 2024 8 పేజీలు

## వక్ఫ్ బోర్డుకు తూట్లు పొడిచిన వైసిపి ప్రభుత్వం : ఎంఏ షరీఫ్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వక్ఫ్ బోర్డు కమిటీ ప్రస్తుత ప్రభుత్వం ఉపసంహరించిందని బ్లూ మీడియా చేస్తున్న ప్రచారంలో నిజం లేదని మైనార్టీ ఎఫైర్స్, కార్పొరేషన్ చైర్మన్ఎంఏ షరీఫ్ అన్నారు. మంగళవారం నరసాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోవక్ఫ్ బోర్డును నియమిస్తూ ఎన్నికల ముందు నవంబర్లో జీవో నెంబర్ 47 ను విడుదల చేసిందన్నారు. అది కూడా అమలుకు నోచుకోలేదని, వైసీపీ పాలనలో రెండేళ్లపాటు వక్ఫ్ బోర్డు మనుగడ లేకుండా చేసిందని ఆయన అన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తనకు నచ్చిన వారిని కమిటీలో వేసుకునేందుకు వక్ఫ్ బోర్డుకు పూర్తి అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి జీవో నెంబర్ 75ను విడుదల చేసినట్లు కూడా ఆయన తెలిపారు. వాస్తవాలను మరుగున పెట్టి ఎన్డీఏ ప్రభుత్వంపై బ్లూ మీడియా అసత్య ప్రచారం చేస్తున్నట్లు షరీఫ్ తెలిపారు. గత ప్రభుత్వం నియమించిన బోర్డుపై అప్పటి కమిటీ కోర్టులో కూడా సవాల్ చేసినట్లు షరీఫ్ గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఇ ష్టానుసారంగా వ్యవహరించి వక్ఫ్ బోర్డుకు తూట్లు పొ దవడమే కాకుండా చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని షరీఫ్ హితవు పలికారు.

### 5న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

# పోలింగ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు, అల్లూరి సీతా రామరాజు జిల్లాల్లోని తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఉపఎన్నికకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించినమేరకు షెడ్యూల్ ప్రకారం,5వ తేది గురువారం ఉదయం 8నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించ బడుతుందనీ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ విషయంలో జిల్లాలో 5న పని చేసే అన్ని ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లు,అథారిటీలు తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గంలో నమోదైన ఓటరుగా ఉన్న తమ ఉద్యోగులు, కార్మికులకు అవసరమైన సౌకర్యాలుచూడాలని కోరారు.అనగా, డ్యూటీకి ఆలస్యంగా రావటం,షిఫ్ట సర్దుబాట్లు పోల్ రోజున అంటే 5న గురువారం ఉదయం నుండి సాయంత్రం 4 గంటల మధ్య వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలు కల్పించాలని అన్నారు. ఇందుమూలంగా రాష్ట్ర ఎన్నికల సంఘం వారు ఆదేశించడం జరిగిందనీ తెలిపారు.





### ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ

# నెరవేరుస్తున్న ప్రభుత్వం

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేదలకు అన్ని విధాలుగా అండ దండగా ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాలశాఖ కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గ ఆగిరిపల్లి మండలం కొత్త సూరవరం గ్రామంలో రూ.4.45 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి మంగళవారం సాయంత్రం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేదప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తామని చెప్పారు. ఆగిరిపల్లి మండలంలో సూరవరం గ్రామంలో ముస్లిమ్ ఏరియాలో సుమారు

- తరువాయి 2లో..

# 6 నుండి రెవిన్యూ సదస్సులు

### జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్:** రెవిన్యూ సదస్సులు ఈనెల 6నుంచి జనవరి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మాంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి రెవిన్యూ అంశాలపై తహసిల్దార్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

### జాతీయ రహదారుల సమస్యల పరిష్కారానికి

# చర్యలు చేపట్టండి

**- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేసిన ఎంపీ పుట్టా మహేష్**

**దిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో:** పార్లమెంటు పరిధిలో జాతీయ రహదారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఎన్‌హెచ్ 216ఎ, ఎన్‌హెచ్ 216 హెచ్,ఎన్‌హెచ్ 365బిజి,ఎన్‌హెచ్ 365 బిబి ఎన్‌హెచ్ 16 పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు. ఎన్‌హెచ్ 216ఎ లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించడానికి పోలీసు పెట్రోలింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెంచాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఉంగుటూరు నియోజకవర్గం లోని గుండుగొలను, భీమడోలు, కూరెల్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేలను నిర్మించాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్



కోరారు.. బ్లైండ్ స్పాట్ బాధిత గ్రామాల ప్రజలు సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్లు నిర్మించాలని, భీమడోలు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉన్న పుంతకు మార్చాలని, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రికి వివరించారు. ఏడు బ్లైండ్ స్పాట్ వద్ద ఫ్లై ఓవర్లు

- తరువాయి 2లో..



# పాత్రికేయులపై దాడి చేస్తే కఠిన చర్యలు

**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పాత్రికేయులపై దాడి చేస్తే ఎంతటి వారైనా సరే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హెచ్చరించారు. మంగళవారం జీలుగుమిల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెంలో సోమవారం పాత్రికేయుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు నిబద్ధత గల వారిని పార్టీ క్రమశిక్షణ దాటి ఉల్లంఘించారని

- తరువాయి 2లో..

# కిషోర వికాసం కార్యక్రమంపై శిక్షణ

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రూరల్ స్థాయిలోనూ. ఎంఈఓ కార్యాలయం నందు అర్బన్ స్థాయిలోనూ కిషోరి వికాసం కార్యక్రమం పై శిక్షణ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడి పిఓ.డి.ఇందిర మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాలు వయసుగల బాలబాలికలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కూలుకు వెళ్ళని బాలబాలికలను గుర్తించి ఒక కిషోరీ టీం గాను అలాగే హై స్కూలు. కాలేజీలలో బాల బాలికలకు కిషోరి టీంలను ఏర్పాటు చేసి వారికి కార్యక్రమం ముఖ్య విషయాలను తెలియ జేయలన్నారు. ఎంపీడీవో ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా సమిష్టి కృషితో విద్యార్థులకు మంచి అవగాహన కల్పించవచ్చు అన్నారు. ఈ ఓ పి ఆర్ డి.టి. మూర్తి బాబు మాట్లాడుతూ విద్య. సంపూర్ణ ఆరోగ్యం. పౌష్టికాహారం.మానవులప్రాముఖ్యత. బాల్యవివాహాల నిరోధకం. బాలికల అక్రమ రవాణా. ఆత్మరక్షణ. ఫోక్స్ చట్టాలపై అవగాహన మానసిక వికాసం. స్కిల్స్ డెవలప్మెంట్. యోగ. తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎంఈఓ గంగాధర్ శర్మ మాట్లాడుతూ ప్రతి హైస్కూలు. కాలేజీలలో శిక్షణా తరగతులు నిర్వహించుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జిల్లాస్థాయి టీఓటిలుగా శిక్షణ పొందిన ఈఓపిఆర్డి టి.మూర్తి బాబు ఆరోగ్య విస్తరణాధికారి గుడాల



హరిబాబు.ఏ ఎస్ఐఎస్ మార్లింగం. లెక్చరర్ లు సావిత్రి. శ్రీలక్ష్మి. వింధ్య. మెప్మా సూపర్వైజర్ ఎంఎస్‌కెలు విమల. జాహ్నవి. అనిత.ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి సత్యవేణి. కె మల్లేశ్వరి. మంగ. ఏ ఎన్ ఎం భాగ్యలక్ష్మి.ఎం ఎల్ హెచ్ పి అన్న ఫ్రైసెస్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు. ఏఎన్‌ఎంలు. అంగన్వాడీ కార్యకర్తలు. ఎం.ఎస్.కె లు. టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్ట్ స్థల సేకరణ కోసం జెసి ధాత్రిరెడ్డి పరిశీలన



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాతిరుమల గ్రామములో మొట్ట మొదటిగా ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ ఆద్వర్యములో పైలట్ సోలార్ ప్రాజెక్ట్ క్రింద 750 కెడబ్ల్యూపి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అవసరమగు స్థలాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఏపి ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు,ఈఈ.ఆపరేషన్ కె.ఎం. అంబేద్కర్ ఇతర విద్యుత్ అధికారులు ఆమె వెంట వుండి సోలార్ ప్లాంట్ ఏర్పాటు వివరాలు తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్, పి.సాల్మన్ రాజు అధ్యక్షతన పి యం సూర్య ఘర్ యోజన పథకంపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ, ప్రతి గృహ వినియోగదారుడు ఈపథకం ద్వారా ప్రభుత్వం వారు ఇచ్చే సబ్సిడీని వినియోగించుకుని సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ బిల్లులను తగ్గించుకొనడమే కాకుండా ఉత్పత్తి అయిన విద్యుత్ యూనిట్లను వాడుకోగా మిగిలిన విద్యుత్తును తిరిగి గవర్నమెంట్ వారికి విక్రయించడం ద్వారాఆదాయమును పొంద వచ్చునుఅన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ.ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ , ఈఈ కన్స్ట్రక్షన్ టీ.శశిధర్ ,డిప్యూటి ఈఈ, ఆపరేషన్ కె.గోపాలకృష్ణ , వివిధ సోలార్ వెండర్స్, వివిధబ్యాంక్అధికారులు , ఇతర విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిశోర బాలికలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

: ఎంపీడీవో శ్రీనివాస్



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో కిశోర బాలికలపై ప్రత్యేక శ్రద్ధచూపాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పెదవేగి ఎంపీడీవో పి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా కిశోర బాలిక వికాసం కార్యక్రమం పై గ్రామస్థాయి కమిటీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి బడి మానివేసిన 11 నుండి 15 సంవత్సరముల పిల్లలను గుర్తించి మరలా వారిని తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని ఆయనఅన్నారు.అంతేకాకుండా వారి అభివృద్ధికి వారికిఇష్టమైన రంగాలలో నైపుణ్యాన్ని అందించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత గ్రామ కమిటీల పై ఉందని ఈ సందర్భంగ ఆయనతెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ 2 అరుణ్ కుమార్, ఈఓపిఆర్డి షరీఫ్, సిహెచ్ఓ రోజ్‌మేరీ, అంగన్వాడి సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై,విద్యార్థినులపై లైంగికదాడులు ఆరికట్టాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా),సర్ సి.ఆర్‌రెడ్డి మెడికల్ ఫార్మసీ కాలేజ్,ఆధ్వర్యంలో మంగళవారం మహిళలపై,విద్యార్థినులపై లైంగికదాడులను, అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అవేర్నెస్ ప్రోగ్రాంకి ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది దానిలో భాగంగా సర్ సిఆర్ రెడ్డి మెడికల్ ఫార్మసీ కాలేజ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా విద్యార్థినులపై అత్యాచారాలను అరికట్టాలని, మద్యం ,డ్రగ్స్ అరికట్టాలని డిమాండ్ చేసారు, ర్యాలీ అనంతరం సి ఆర్ రెడ్డి కళాశాల బీఫార్మసీ కళాశాలలో స్వాతంత్ర సమరయోధురాలు అన్నే అనసూయ 7 వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.శ్యామల రాణి అధ్యక్షత మహిళలపై జరుగుతున్న దాడుల గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఐద్వా రాష్ట్రకార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ సమాజంలో స్త్రీల దుస్తుల పట్ల అవగాహన కల్పించడం కంటే వీరిపట్ల పురుషులు వ్యవహరించాల్సిన తీరుపైనే అవగాహన కల్పించాలన్నారు. మహిళా ఎస్సై క్రాంతిప్రియ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగకుండా కుటుంబంలో మగపిల్లలకు తల్లిదండ్రులు కూడా అవగాహన



కల్పించాలని కోరారు. కళాశాలలో విద్యాలయాల వద్ద విద్యార్థినులపై వేధింపులు అరికట్టడానికి అభయ బ్లూ కార్ప్ 112 నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా విద్యార్థులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ ఎం రాజా రామ్మోహన్రావు, ఉమెన్ ఎంబార్ మెంట్ గ్రీవెన్స్ అండ్ రిడ్రెస్సెసల్ సెల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెహెచ్ మౌనిక, డాక్టర్ పిఉషారాణి ఈ జాజిలి,ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి హైమావతి,నాయకులు శారద,ఎం అరుణ, కస్తూరి తదితరులు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డి ఫార్మసీ ఈ ఫార్మసీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తున్న ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**

రూ.4.45 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన మంత్రి అనంతరం కొంత మంది గ్రామస్తులు తమ గ్రామంలో గత 6 నెలల క్రితం ఒక విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించినప్పటికి 5 యం ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ పాతది నిర్మించారని దాని ద్వారా మా గ్రామంలో 100 మోటార్స్ ,కొన్ని టెలివిజన్స్ కాలిపోయాయని మంత్రివర్యుల దృష్టికి తీసుకొని రాగా వెంటనే రాష్ట్ర మంత్రి పార్థసారథి స్పందిస్తూ కొత్త ట్రాన్స్ఫర్ రెండు రోజుల్లో బిగించి గ్రామ ప్రజల ఇబ్బందులు వెంటనే తొలిగించాలని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ పీ.సాల్మన్ రాజును ఆదేశించారు. గ్రామంలో ఇంటి స్థలాలు పొలాలకు సంబంధించిన కొన్ని గ్రామ కంఠం, పోరంబోకు భూముల ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరగా తక్షణ చర్యలు చేపట్టాలని వెంటనే రెవిన్యూ అధికారులను మంత్రి పార్థసారథి ఆదేశించారు. గ్రామానికి మరికొన్ని సిసి రోడ్లు కావాలని గ్రామస్తులు కోరగా తక్షణమే మరికొన్ని గ్రాంట్లు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. తమ సమస్యలు పరిష్కారం పై మంత్రివర్గ తక్షణ స్పందనకు గ్రామస్తులు తమ హర్షాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నామని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు.

## 6 నుండి రెవిన్యూ సదస్సులు

**మొదటిపేజి తరువాయి**

రెవెన్యూ సదస్సులను జిల్లాలో జయ ప్రదంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రెవిన్యూఅధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలనిఆదేశించారు.సమన్వయంతోపనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోగలమన్నారు.ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను తహసిల్దార్లు పునఃపరిశీలన చేయాలనికలెక్టర్ ఆదేశిం చారు. వారంలోగా దస్త్రాలన్నీ పరిశీలించి నివేదిక పంపాలన్నారు. పీజీఆర్ఎస్‌లో అర్జీల పరిశీలన పక్కాగా ఉండాలన్నారు.నాణ్యతతో పరిష్కరిం చక పోవడంతోనే అర్జీలు పునరావృతం అవుతున్నా యన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**మొదటిపేజి తరువాయి**

లేదా సబ్‌వేల నిర్మాణం కోసం అంచనాలను సిద్ధం చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ కోరారు. తన విజ్ఞప్తులకు కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ స్పందించి అభివృద్ధి పనులు,సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు ఎన్‌హెచ్ 16లో అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తూ చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## పాత్రికేయులపై దాడి చేస్తే కఠిన చర్యలు

**మొదటిపేజి తరువాయి**

పేర్కొన్నారు. కొందరు కావాలని పార్టీ ప్రతిష్ట దిగదార్చేందుకు కుట్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాత్రికేయునిపై జరిగిన దాడిని విచారణ చేసేందుకు డిఎస్పీ స్థాయి అధికారిని నియమించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజ్ ను సేకరిస్తున్నామని సెల్ సిగ్నల్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల్లో నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు పాత్రికేయులకు అన్నివేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బిజెపి జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, జనసేన నాయకులు చిర్రి శ్రీనివాస్, డేవిడ్ రాజు, కూరం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పరింపూడి-2 పంచాయతీ కార్యాలయం సచివాలయం భవనంలోకి మార్పు





**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొయ్యలగూడెంను పరిపాలించే పరింపూడి పంచాయతీ ప్రధాన కార్యాలయం చిరునామా మారనుంది. ప్రస్తుతం జంగారెడ్డి గూడెం రోడ్ యూనియన్ బ్యాంక్ సమీపంలోని మహిళా మండలి భవనంలో గత ఐదారు సంవత్సరాలుగా తలదాచుకుని ఉంటున్న పంచాయతీ కార్యాలయం ఇప్పుడు మండల పరిషత్ కార్యాలయం వెనుక ఆవరణలో 2వ నంబరు సచివాలయం ఏర్పాటుకోసం నిర్మించిన నూతన భవనంలోకి త్వరలో పరింపూడి పంచాయతీ కార్యాలయాన్ని తరలిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్ మేజర్‌న్యూస్‌కు తెలిపారు. పంచాయతీ కార్యాలయం కోసం కొత్తగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు గత మూడేళ్లుగా నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయ పనులు నిర్వహిస్తున్న మహిళా మండలి భవనం ఇరుకుగా ఉండి, కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించడానికి సమస్యలు తలెత్తుతున్నాయి. అందువల్ల నిర్మాణం పూర్తి అయ్యి, తుది మెరుగులు దిద్దుకుంటున్న రెండవ నంబరు సచివాలం నూతన భవనంలోకి త్వరలో పంచాయతీ కార్యాలయం మార్పు చేస్తున్నారు. కాగా, సచివాలయ భవన నిర్మాణ పనులు పంచాయతీ కార్యాలయ అవసరాలకు తగినట్లుగా తుదిమెరుగులు తీర్చిదిద్దుతున్నారు. కాగా 2వ వార్డు సచివాలయం కొద్ది నెలల క్రితం వరకూ యండీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న సిబ్బంది ఒక నివాస గృహంలో నిర్వహించేవారు.ఆభవనం పైకప్పు నీరు కారి, కంప్యూటర్లు పాడైపోవడంతో అదే ప్రాంతంలో నిర్మాణం పూర్తి అయిన రైతు భరోసా భవనంలోకి సచివాలయ కార్యాలయాన్ని కొద్ది నెలల క్రితం తరలించారు. అయితే రైతు భరోసా అవసరాల కోసం నిర్మించిన ఆభవనంలో సిబ్బందికి అవసరమైన టాయిలెట్లు, ఇతర వసతులు ఏవీ నిర్మాణం జరగలేదు. సచివాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులు రైతు భరోసా భవనంలో టాయిలెట్లు,నీటి వసతి లేకపోవటంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రైతు భరోసా భవనానికి ఆనుకుని ఈ సచివాలయం కోసం నిర్మించిన నూతన భవనంలోకిప్రసతపంచాయతీ కార్యాలయం మార్చుతున్నారు. ప్రస్తుతం సచివాలయం నిర్వహిస్తున్న రైతు భరోసా భవనానికి, ముందువైపున విలేజ్ క్లినిక్ భవనం,దానికి వెనుక వైపున స్వచ్ఛ భారత్ భవనం నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండలం గుండుగొలను గ్రామానికి చెందిన అరసంకుల సోములు కుమారుడు చైతన్య కృష్ణకు గత నాలుగేళ్లుగా కీళ్ల వాతంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. తండ్రి సోములు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఆర్థిక సహాయం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ద్వారా అందించారు. వెన్నుముక ఆపరేషన్ రెండు వైపులా చేయడానికి అవి సరిపోక, సోములు ఆర్థిక స్థితిగతుల మేరకు గుండుగొలను గ్రామంలో పలువురు స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. వాటిలో కొంత భాగం మన గుండుగొలను అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన నగదును మంగళవారం గుండుగొలనులో సోములు ఇంటివద్ద గ్రూప్ కమిటీ సబ్యులు అందించారు. ఈ సందర్భంగా తన ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సహకరించిన వారందరికీ సోములు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో మన గుండుగొలను వాట్సాప్ గ్రూప్ కమిటీ సభ్యులు టి.సుమన్ బాబు,కర్రి దిలీప్ కుమార్, బాలినేని అనిల్ తదితరులు సోములు కుమారుడిని పరామర్శించి నగదును అందజేశారు.

# చత్తీస్‌ఘడ్‌లో మానాపురానికి సత్కారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో భిలాయలో ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి నాటికల పోటీలకు న్యాయ నిర్ణీతగా వ్యవహరించిన పాలకొల్లు కళా పరిషత్ వ్యవస్థాపకుడు మానాపురం సత్యనారాయణను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.గత మూడు సంవత్సరాలుగా వరుసగా భిలాయిలో జరిగే నాటికల పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు సంస్థ అధ్యక్షుడు ఎల్.రుద్రమూర్తి, కార్యదర్శి కె.శ్రీనివాస్, సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించినట్లు మానాపురం తెలిపారు.

# శ్రీహరి పేట మున్సిపల్ స్కూల్లో దివ్యాంగుల దినోత్సవం




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని శ్రీహరి పేట స్పెషల్ మున్సిపల్ యూపీ స్కూల్లో భవిత విలీన విద్య వనరులకేంద్రంలో ఘనంగా నిర్వహించినట్లు శిక్షణ కేంద్ర నిర్వహకురాలు శారద తెలిపారు. మంగళవారం మండలం విద్యాధికారి జాన్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికారి సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించి వారిని ఉన్నత ప్రమాణాలతో చూచి దివ్యాంగులకు విద్యా బోధించడం ఎంతో కష్టతరం అయినప్పటికి శిక్షణ ఇచ్చే వారు ఓర్పు సహనం కలిగిఉండాలన్నారు. ఎం.ఈ.ఓ ప్రభాకర్ రావు మాట్లాడుతూ దివ్యాంగులంటే చిన్నచూపు చూపటం కాదు గాని ప్రత్యేక నైపుణ్యత కలవారిని భగవంతుని ఒక వరం అని భావించి వారికి చేయూతనివ్వగలిగితే మనసుకి ఎంతో తృప్తినిస్తుందని అన్నారు.న్యాయవాది యర్రం శెట్టి ఫణికర్ మాట్లాడుతూ దివ్యాంగుల తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరూ చేతులెత్తి అభినందించాలి,

దివ్యాంగులకు మానసిక బలం, అవగాహన ఎక్కువ. సమాజంలో వారికి సరియైన ప్రోత్సాహంతో మరింత నైపుణ్యంలో శిక్షణ ఇస్తే సమాజానికి ఎంతో శ్రేయస్కరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ సోమరాజు భవాని భరత్ పాల్గొన్నారు. సెక్ష్యం సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బహుమతులు ప్రధానం చేశారు. పారా లీగల్ వాలంటీర్లు ఎం.విజయ్‌కుమార్, ఎం ప్రభాకరరావు, ప్రధానోపాధ్యాయుడు దేవ రమేష్, భవిత నిర్వాహకులు శారద,రాధా, సిఆర్పిలు ప్రియాంక, తాతయ్య పాల్గొన్నారు.

# 5న గురువారం తాగునీటి సరఫరా నిలుపుదల

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పురపాలక సంఘ రక్షిత మంచినీటి సరఫరా విభాగంలో క్లారిప్యాక్యూలేటర్ క్లీనింగ్ వల్ల 5వ తేదీ గురువారం సాయంత్రం మంచినీటి నిలుపుదల చేయబడుతుందని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం యధావిధిగా సరఫరా చేయుట జరుగునని, పట్టణ ప్రజలు సహకరించవలసిందిగా కమీషనర్ కోరారు.

# టెన్నీస్ విజేతలను అభినందించిన స్వర్ణాంధ్ర యాజమాన్యం



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 1,2 తేదీలలో జరిగిన జె.ఎన్.టి.యు. కాకినాడ టేబుల్ టెన్నీస్ టోర్నమెంట్ మహిళల విభాగములో స్వర్ణాంధ్ర కాలేజీ విద్యార్థినులు ద్వితీయ స్థానం సాధించారు. స్వర్ణాంధ్ర కాలేజీ విద్యార్థిని (యంబిఏ మొదటి సంవత్సరం) డి.సునీత, జె.ఎన్.టి.యు.కె టేబుల్ టెన్నీస్ జట్టుకి ఎంపిక అయ్యింది. ఈ విద్యార్ధిని జనవరి 3వ తేదీ నుండి 5 వరకుఅమిత్ యూనివర్సిటీ,చెన్నైలో జరిగేసౌత్‌జోన్‌పోటీలలో జె.ఎన్.టి.యు.కె తరపున పాల్గొంటుంది. ఈ విద్యార్థినులను కళాశాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాధ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ డా.ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఏ.గోపిచంద్ ఏం.బి.ఏ.హెచ్.ఓ.డి.గ్రేస్,డా.వి.స్వామి నాధం, సైట్ ప్రిన్సిపల్ డా.పి.పండరీనాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.ఎన్.వి.ఎన్.ఎన్.మూర్తి అధ్యావక, అధ్యావకేతర సిబ్బందిఅభినందించారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాలిటెక్ ఫెస్ట్ దోహదం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన రీజనల్ పాలిటెక్ ఫెస్ట్-2024 కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాల ప్రదర్శనను ఆమె తిలకించి, వాటి పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాలిటెక్ ఫెస్ట్‌ను ప్రతి ఏడాది నిర్వహించుకుని ఉత్తమ ప్రాజెక్టులను గుర్తించి బహుమతులను అందజేయడంతో పాటు,జిల్లాస్థాయిలో 15 ఉత్తమ ప్రాజెక్టులను స్టేట్ లెవల్ కు సిఫార్ చేయడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండు రోజులు పాటు నిర్వహించే పాలిటెక్ ఫెస్ట్-2024లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన మొత్తం 11 పాలిటెక్నిక్ కళాశాలలో పాల్గొనగా వాటిలో రెండు ప్రభుత్వ, 9 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్నాయని తెలిపారు. 48 ప్రాజెక్టులలో 123 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.ఫణీంద్ర ప్రసాద్, సివిల్ ఇంజనీర్ హెచ్‌ఓడి జీవీఎల్ సత్యనారాయణ, మెకానికల్ హెచ్ ఓ డి ఏ.శివప్రసాద్, ఏవో ఎం ఎస్‌వివిఎస్‌ఎం రంగారావు,తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో,తాహసిల్దార్ సునీల్ కుమార్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎమ్మెల్సీ,నీటి సంఘాల ఎంపికకు ఎన్నికలు

## - అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం





**గణపవరం,మేజర్‌న్యూస్:** గణపవరం చింతలపాటి బాపిరాజా జెడ్పీ బాలుర హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికకు ఒక రూము, నీటి సంఘాల ఎంపికకు ఆరు రూములను పరిశీలించి సంబంధిత అధికారులకు తగుదేశాలను జారీ చేశారు. డిసెంబర్ 5వతేదీన నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ఏర్పాట్లను ముందే పూర్తి చేసి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటింగ్‌ను పూర్తిచేయాలన్నారు. అలాగే నీటిసంఘాలఎంపికను నిబంధనల మేరకు పూర్తిచేయాలని,వివాదాలకు తావివ్వరాదని ఆదేశించారు.

**- బాగా చదువుకుంటున్నారా? ఏమి కావాలనుకుంటున్నారు? -**

తొలుత చింతలపాటి బాపిరాజా జడ్పీ స్కూల్లో విద్యార్థులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బాగా చదువుకుంటున్నారా, భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు తదితర ప్రశ్నలను అడిగి సమాధానాలనుతెలుసుకున్నారు. చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలన్నారు. సెల్ ఫోన్‌కు ఎంత దూరంగా ఉంటే అంతగా విద్యలో రాణించగలుగుతారని సూచించారు. సెల్ ఫోనే జీవితమైతే ఇంక మీకు భవిష్యత్తు లేకుండా పోతుందని ఉద్బోధించారు. విద్యార్థి దశలో కొంచెం కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఒక లక్ష్యం పెట్టుకుని లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి వారి పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని సూచించారు. పదవ తరగతి తర్వాత సాంకేతిక విద్యను అభ్యసించడంతో మంచి ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంలో గణపవరం తహసిల్దార్ వైకెవి అప్పారావు, ఎంపీడీవో ఆర్.బాబి శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఎన్‌వి ఎస్ఎన్ మూర్తి, తదితరులు ఉన్నారు.

# బేతేలు స్వస్థతశాల సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే 'మద్దిపాటి'



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారులో బేతేలు స్వస్థత చాలా నందు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనముగా జరిపారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని క్రీస్తుజననం అందరికీ పవిత్రమని ఏసు మానవాళికి ఆదర్శనీయుడని ఆయన అన్నారు. జీసస్ సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించడానికి జన్మించారని పేర్కొన్నారు. ఈక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య,మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,మట్టపర్తి రూపేష్ కుమార్, చింతమనేని హనుమంతరావు, గంటా శ్రీనివాసరావు, యేపూరి కిషోర్,మండల పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన విశ్వాసులు పాల్గొన్నారు.

# నారాయణపురం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన జెసి

## - ధాన్యాన్ని మధ్యవర్తులకు ఇవ్వవద్దు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని నారాయణపురం రైతు సేవా కేంద్రాన్నిఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి పి.దాత్రి రెడ్డి మాట్లాడుతూ మధ్య దళారుల మోసపూరిత మాటలు నమ్మి తక్కువ ధరకు దాన్యం అమ్ముకొని మోసపోవద్దని రైతులకు సూచించారు. జిల్లాలో ఎక్కడైనా రైతులను మభ్యపెట్టి మధ్యవర్తులు అక్రమంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ తీరుతెన్నులను తనిఖీ చేశారు. గత మూడు రోజులుగా వాతావరణం పరిస్థితుల మూలముగా ఏర్పడిన పరిస్థితులను ఆమె సమీక్షించారు.

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూధాన్యం సేకరణలో రెవెన్యూ సిబ్బంది సహకారం ఏ విధంగా ఉంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణపై పలువురు రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. తేమశాతం 17శాతంలోపు వచ్చేవరకు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని జెసి సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం తేమశాతం 17శాతం ఉన్నదాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఏ సమయంలోనైనా ఏ విధమైన సహకారం కావాలన్నా జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. జెసి వెంట తాహసిల్దార్ కేవీ సుబ్బారావు, మండల వ్యవసాయశాఖ అధికారి రమేష్, గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ కేత నాగ సుబ్రహ్మణ్యం ,వీఆర్వో కార్తీక్ పలువురు రైతు సేవ కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# చిన్న వెంకన్న సేవలో జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** వెంకన్న ఆలయానికి మంగళవారం ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి ఆలయానికి విచ్చేశారు. ఆమెకు ఆలయ అధికారులు పండితులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలుకు బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి జ్ఞాపికను ప్రసాదాలను అందించారు.

# 7న పండుగ వాతావరణంలో పేరెంట్స్ కమిటీ సమావేశం

## - 10 ఫలితాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక బ్యాంకు కాలనీలో శ్రీ కృష్ణ దేవరాయ సాంస్కృతిక సమితి,గన్నా బత్తులతులసమ్మ పెదతాత కళ్యాణ మండపంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ,మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో, 7వ తేదీజరిగే విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం, అపార్ నమోదు,మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి, మధ్యాహ్నం భోజనం పథకం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు,దాతలు,పూర్వ విద్యార్థులు, వివిధ స్వచ్ఛందసంస్థలు,ఉపాధ్యాయులు కలిసి పాఠశాల అభివృద్ధికి,విద్యా అభివృద్ధికి చర్చలు జరిపి అమల్లోకి తీసుకు రావాలన్నారు. పాఠశాల విద్యా వ్యవస్థకే అతి పెద్ద పండగగా నిర్వహించనున్న ఈ సమావేశాలు బడుల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి,సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలవాలన్నారు. జిల్లాలో మధ్యాహ్నం భోజనం పథకం బాగా అమలు అవుతుందని, జిల్లాలో అనేక పాఠశాలలలో పరిశీలన చేశానన్నారు. విద్యార్థులలో రక్తహీనత 40 శాతం ఉన్నారని గుర్తించడం జరిగిందని, వీరికి ఆకుకూరలతో పాటు మునగాకు తప్పనిసరిగా అందించాలన్నారు. కడుపు నిండితేనే చదువుపై దృష్టి పడుతుందని విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థులకు దైవం,తల్లి, తండ్రి అన్ని గురువేనని అది ఉపాధ్యాయ వృత్తికే మంచి అవకాశం కలిగిందన్నారు. విద్యార్థులను స్వంత పిల్లల్లాగా చూసుకోవాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మార్చిలో జరగనున్న పదవ తరగతి తరగతి పరీక్షా పరీక్షలు ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటరు పి.శ్యామ్ సుందర్,జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి వై.చంద్ర శేఖర్, సహాయ సంచాలకులు యన్.సత్యనారాయణ, డిఐఇవో యన్.శ్రీనివాస రావు, ప్రధానో ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడి కేసు ఛేధించిన పోలీసులు

## - అభినందించిన రూరల్ సీఐ దుర్గాప్రసాద్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు మండలం జగన్నాధపురం రోడ్డు పక్కన విసర్జనకు వెళ్ళగా ముసునూరి దుర్గారావు బాధితుడుని కొట్టి పక్కనే ఉన్న కొబ్బరి తోటలోకి లాక్కొని వెళ్లి అతని వద్ద సెల్‌ఫోన్ ,ఫాంట్ జేబులో ఉన్న 22 వేల రూపాయలు నగదు లాక్కొని అరిస్తే చంపేస్తామని బెదిరించినట్టు కేసు నమోదు అయింది. ముద్దాయిలు విగ్నేష్ రాయుడు,రాజు,ట్రాన్స్ జెండర్ నిత్యరోజ్ రూరల్ సిఐ దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. కేసును చాకచక్యంగా చేదించి ముద్దాయిలను ముగ్గురిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వీరి వద్ద నుండి సెల్ ఫోన్,బజాజ్ ఎన్ఎస్ పల్సర్ బండిని సీజ్ చేశారు. ముద్దాయిని పట్టుకున్న సిబ్బందిని సిఐ అభినందించారు. సమావేశంలో మొగల్తూరు ఎస్సై వాసు మహిళ ఎస్సాగలక్ష్మి,రైటర్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# గుండుగొలను జడ్‌పి ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకారం

## - శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు హామీ





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు హామీ ఇచ్చారు. ఆయన గుండుగొలనులు మంగళవారం సాయంత్రం పర్యటిం చారు. దీనిలో భాగంగా నత్త నడకన నడుస్తున్న గోదావరి కాలువ పై వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం గుండుగొలను హైస్కూల్‌కు చేరుకున్న శాసనసభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం స్వాగతం పలికింది. పర్యటనలో భాగంగావిద్యార్థులతో శాసన సభ్యులు మమేకమయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కోసం వారి సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో వారు గుండుగొలను హైస్కూల్ పేర దాతలు ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయల ఆదాయం వచ్చే కోట్లాది రూపాయల విలువ గల వ్యవసాయ క్షేత్రాలను అందజేశారని తెలిపారు.

అనంతరం విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనం చేసిన శాసనసభ్యులు, వడ్డన కార్యక్రమంలో సైతం పాల్గొన్నారు. ఈసందర్భంగా నిధులు ఉన్నప్పటికీ నాడు- నేడు కార్యక్రమం కింద నిర్మాణం ప్రారంభించి అర్థవంతంగా నిలిచిపోయిన భవన నిర్మాణం గురించి ఆరా తీసిన శాసనసభ్యులు అక్కడ నుంచే సమస్య పరిష్కారానికి కలెక్టర్ తో మాట్లాడారు. విశాలమైన ఆవరణ గల హై స్కూలులో లెవెలింగ్ పనులు పూర్తి చేస్తే వివిధ క్రీడా మైదానాలు తయారు చేసుకునే అవకాశం ఉందని ఉపాధ్యాయుని తెలిపారు. విద్యుత్‌లో ఓల్టేజ్ కారణంగా పాఠశాలలోని వివిధ పరికరాలు పనిచేయటం లేదని ఆయన దృష్టికి వచ్చింది. తక్షణమే స్పందించిన శాసనసభ్యులు సమస్య పరిష్కారానికి ట్రాన్స్కో అధికారులను అక్కడికి పిలిచారు. సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఆదేశించారు. ఇదేవిధంగా పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న బాలికల ప్రత్యేక వసతి గృహం శిథిలమై కూలిపోయిందని,దీని కారణంగా వసతి గృహాన్ని తాత్కాలికంగా హైస్కూల్‌లోని కొన్ని గదులలో నిర్వహిస్తున్నట్టు ఉపాధ్యాయులు శాసనసభ్యులకు తెలియజేశారు.
అక్కడ నూతన నిర్మాణం చేపట్టే విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పత్తి మదన్, కూటమి నాయకులు సిరి బత్తిన కొండబాబు,బంటు విజయకుమార్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో లోటుపాట్లు లేకుండా చేయాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి




భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల తహసిల్దారులు, డిఐఓ ఎస్ లు, ఏడిఎస్‌లు, ఎంఏఓలు, మండల సర్వేలు తో ఫ్రీ ఓల్డ్ డేటా, వాటర్ ట్యాక్స్, పి జి ఆర్ ఎస్ పిటీషన్లు, రెవెన్యూ సదస్సులు, ప్యాడి పోక్యూర్మెంట్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 248 రైతు సేవా కేంద్రాల ద్వారా 1 లక్ష 72 వేల మెట్రిక్ టన్నులు ధాన్యమును కొనుగోలు చేయటం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. దీనికి సంబంధించి రూ.390 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉండగా రూ.383 కోట్లు రైతులు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని మండల స్థాయి అధికారులు ఆదేశించారు. గ్రామాల్లో వాటర్ టాక్స్ సంబంధించి వీ ఆర్వో లు డేటా ఎంట్రీ కచ్చితంగా నిర్వహించాలన్నారు. వాటర్ ట్యాక్స్ డేటా ఎంట్రీ డిప్యూటీ తాసిల్దార్లు పరిశీలించాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ లో రీ ఓపెన్ అయినా పిటీషన్లను వెంటనే పరిష్కరించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసి రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరాం ప్రసాద్, డీఎస్ఓ ఎన్. సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, కలెక్టరేట్ ల్యాండ్ సూపర్డెంట్ ఎం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## - టీడీపీ సీనియర్ నేత కాపా శ్రీనివాసరావు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** పేద మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాల అందజేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 4 మండలాల్లో ప్రజల నుంచి అర్జీలు తీసుకోవడం జరుగుతుందనీ, నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్, నియోజకవర్గ టిడిపి నాయకులు కాపా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన నూజివీడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీలను ఆయన పరిశీలించారు. పెన్షన్లు, గృహ నిర్మాణాలకు రుణాలు, భూ సమస్యలు, ఇతర ఏ సమస్యలునైన ప్రజలు సంబంధిత అధికారులకు అర్జీలురూపంలో తెలియజేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులువాటిని పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను కేటాయింపు చేయడం జరుగుతుందన్నారు. 3, 4 తేదీలు రెండు రోజులు ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. నూజివీడు పట్టణంలో నివసించే లబ్ధిదారులు స్థానిక పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న సచివాలయాల దగ్గర ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, అక్కడికి వెళ్లి అర్జీలు అధికారులకు అందజేయాలన్నారు. ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాలలో ఉన్న ప్రజలందరూ వారి వారి సమస్యలను అధికారులకు తెలియజేసి ప్రభుత్వ పథకాలనుపొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్జీల అందజేసేటప్పుడు ఏమైనా సమస్యలు తలెత్తితే స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, అన్నవరం మాజీ సర్పంచ్ వీరమాచినేని సత్యనారాయణ, కొలుసు ఆంజనేయులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులను సమానంగా భావించాలి

## జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతులను సకలాంగులతో సమానంగా భావించి వారిలో మనోధైర్యం నింపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లోని ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి వేడుకలు మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నెలలో నాలుగో శనివారం దివ్యాంగుల కమిటీ మీటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈమీటింగ్‌లో వారి సమస్యలను చర్చించుకోవచ్చు అని చెప్పారు. ఈ దినోత్సవంలో ఎంతో అందంగా మంచి స్వరంతో,మంచి భావనతో పాట పాడిన డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న లహరిని అభినందించారు. విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలలో 68 విభాగాలలో పోటీలు నిర్వహించడం అనేదినాకు చాలాఆశ్చర్యాన్ని సంతోషాన్ని ఇచ్చిందని చెప్పారు. అనంతరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులతో కలిసి కలెక్టర్ కేకును కట్‌చేశారు. తదుపరి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, వివిధకళలు ప్రదర్శించిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆడిషనల్ ఎస్పీ నక్కా సూర్య చంద్ర రావు,డిఆర్‌డిఎ పిడి ఆర్.విజయరాజు, సెట్వెల్ సీఈవో ప్రభాకర్, డీఎస్ఓ శ్రీనివాసు, జిల్లా ఎల్‌డిఎం డి.నీలాద్రి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఈడి ఎన్ ఏస్ కృపావరం, వీరబాబు,జయరాజు,ప్రవీణ్ వర్మ, నాగేంద్ర సింగ్, యుగంధర్,ఎం.అజయ్‌బాబుజిల్లాలోని పలువురు విభిన్న ప్రతిభావంతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## : ఆర్డీవో దాసి రాజు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఈనెల 5వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆర్డీవో దాసి రాజు తెలిపారు. మంగళవారం ఆయన చాంబర్లో విలేకరులతో మాట్లాడారు. డివిజన్లోని పాలకొల్లు మండలంలో అత్యధికంగా 480 మంది ఓటర్‌లుఉన్నట్లు, అతి తక్కువగా ఆచంట మండలంలో 63 మంది ఓటర్‌లు ఉన్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ కొనసాగు తుందని మొత్తం1460 మంది ఓటర్‌లు ఉన్నట్టు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 40 మంది సిబ్బందిని నియమించి నట్లు,రూట్ ఆఫీసర్లుగా మండల తాసిల్దార్లు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. పెనుగొండలో 154 ,పెనుమంత్రలో85,పోడూరులో 71,ఎల మంచిలిలో 94,మొగల్తూరులో 86 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం దగ్గర బుధవారం 10 గంటల నుండి బ్యాలెట్ బాక్సులు సంబంధిత సిబ్బందికి అందజేస్తామని ఎన్నిక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

# 7 నుంచి 12 వరకూ సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు

## - బయ్యనగూడెంలో 86వ సంవత్సరాలుగా ఉత్సవాలు





**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండలంలోని పలు గ్రామాలలో ఉన్న శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాల్లో ఈ నెల 7వ తేదీ నుంచి 12 వరకూ షష్ఠి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లును సంబంధిత దేవాలయాల అభివృద్ధి కమిటీ పెద్దలు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయాలను ఇప్పటికే సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. 6వ తేదీ సాయంత్రం స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. మర్నాడు 7వ తేదీ తెల్లవారుజాము నుంచి 12వ తేదీ రాత్రి వరూ షష్ఠి తీర్థం జరుగుతుంది. మండలంలోని బయ్యనగూడెం గ్రామంలో 1938లో ఆవిర్భవించిన స్వామివారి విగ్రహానికి నాటినుంచిగత86 సంవత్సరాలు గా నిరాటంకంగా స్వామి వారి కల్యాణోత్సవాలు, షష్ఠి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది కూడా అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కొయ్యలగూడెం నల్లజర్ల రోడ్‌లోనూ, కన్నాపురం రోడ్‌లోని మదనగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల వద్ద కూడాషష్ఠి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. కన్నాపురం,రాజవరం, యర్రంపేట, దిప్పకాయలపాడు, అచ్యుతాపురం గ్రామాల్లో కూడాషష్ఠి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. బయ్యనగూడెంలో ప్రతీరోజూ ప్రసాద వితరణ జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఉత్సవాల ముగింపు రోజున అన్ని గ్రామాల్లో ఆలయ ప్రాంగణాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ జరపనున్నారు.




# దివ్యాంగులు ప్రభుత్వ పధకాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలోమంగళవారం ప్రపంచ విభిన్న ప్రతి భావంతులు దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ స్థానిక శనివారపు పేట,దొండపాడు లోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాల నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ పుట్టుకతో వచ్చిన చిన్న చిన్న లోపాలకు కృంగిపోకుండా పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలని, సంకల్పం దృఢమైనప్పుడు,లక్ష్యం చాలా చిన్నదిఅవుతుంది, కావున విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి ఉంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వాలు అనేక ప్రోత్సాహకాలను ఇస్తుందని,వాటిని పొందటంలో ఏవైనా ఆటంకాలు ఏర్పడిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చు అని సూచించారు, 15100 కు ఫోను ద్వారా గాని అన్ని కోర్టుల పరిధిలోని న్యాయ సేవాధికార సంస్థలను గాని సంప్రదించి తగు న్యాయ సహాయ పొందవచ్చును సూచించారు. కార్యక్రమంలో డిజేబుల్ ఏ.డి. బి.రమణ కుమార్, ప్రవర్తన విభిన్న ప్రతిభావంతల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి

## : ఎంపీడీవోకు వినతి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** వెల్ఫేర్ అసిస్టెంట్లకు జాబ్ చార్ట్ ఏర్పాటుచేసి ప్రమోషన్ ఛానల్ చూపించాలని తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు మంగళవారం ఎంపీడీవో కే వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు జాబ్‌చార్ట్‌గాని ప్రమోషన్ ఛానల్ ప్రభుత్వం చూపించలేదని ఆరోపించారు. దీనివలన సంక్షేమ సహాయకులుగా తాము నష్టపోతున్నట్లు మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు జి.ఆదాము, పి. కన్నయ్య, మల్లికార్జునరావు,సత్యనారాయణ దొర, శ్రీరామ్, శ్రావణి, మంగతాయారు, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, అక్కమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు ఇతరులతో సమానం అనే భావన కలిగించాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులు సైతం ఇతరులతో సమానంఅన్న భావన వారికి కలిగించి, వారి అభ్యున్నతికి సహకరించాలని మండల విద్యాధికారి భాస్కర్ కుమార్ కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానికి భవిత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక హైస్కూల్ వేదికగా నిర్వహిం చిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు. అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి, విభిన్న ప్రతిభావంతులను గుర్తించి వారికి ఇతరులతోపాటు అన్ని సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వారికోసం ప్రత్యేక రాయితీలను అమలు చేస్తుందని చెప్పారు. ఇదే క్రమంలో భీమడోలు కేంద్రంగాదివ్యాంగుల సంక్షేమానికి పనిచేస్తున్న భవిత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహాలను కేటాయించిందని తెలిపారు. దీనిలో భాగంగా పాఠశాలలో చదువుతున్న 53 మంది దివ్యాంగ విద్యార్థులకు రవాణాచార్జీల కిందఒకరికి మంజూరైన వార్షిక చార్జీలు రూ. 3వేలు అందజేశామన్నారు. ఇదే క్రమంలో ఒక్కొక్క బాలికకు ప్రత్యేకంగా మంజూరైన రూ. 2వేలు అలవెన్స్‌ను ప్రత్యేకంగా అందజేసినట్లు తెలియజేశారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని భవిత విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించిన దాత పి గంగాధర రావు, ప్లాస్టిక్ నీళ్ళ బాటిల్స్ అందజేసిన దాత ఝాన్సీతో పాటు ఇతర వస్తువులు అందజేసిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు అహ్మదున్నీసా బేగం పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంటకు

# బీమా చేయించండి

## - వ్యవసాయ శాఖ అధికారి గంగాధర్ సూచన



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మినుము, పెసర, మొక్కజొన్న పంటలకు పంట బీమా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి కేగంగాధర్ రైతులకు సూచించారు. మంగళవారం జీలుగుమిల్లి పి.రాజవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు బీమా చేయించుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే నష్టానికి ఇన్సూరెన్స్ లభిస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ అధికారి కె నవీన మణిమాల మాట్లాడుతూ అన్ని కులాల రైతులకు 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. అలాగే యానిమల్ హస్బండ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో పశుగణన జరుగుతుందని ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బోద శ్రీనివాస్ రెడ్డి, యాండ్ర రాఘవేంద్రరావు, లావణ్య, శశిప్రియ, సేంద్రియ వ్యవసాయంసిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కిషోరి బాలిక వికాసంపై అవగాహన



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** కిషోరి బాలికా వికాసం 2.0 కార్యక్రమం పై గ్రామ స్థాయి కమిటీ లను ఏర్పాటు చేసి కమిటీ లకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో కే వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయం హాల్ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో 1నుండి 18 సంవత్సరాల లోపు కిశోరి బాలికలకు స్కిల్ డెవలప్మెంట్, హెల్త్, ఎడ్యుకేషన్, బాల్య వివాహములు అరికట్టుట మొదలైన అంశాలు పై శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఝాన్సీ, ఈవోపీఆర్ డి. నిఖిల్, ఎంఈఓ. కే శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్. లక్ష్మీదేవమ్మ, గ్రామస్థాయి కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులైన పిల్లలకు,పెద్దలకు వీల్ చైర్లు,వాకర్స్ పంపిణీ చేయాలి



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** సమాజం, అభివృద్ధి ప్రతి స్థాయిలో దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రోత్సహించడానికి,అన్నింటిలోదివ్యాంగుల పరిస్థితిపై అవగాహన పెంచడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం పాటించడం జరుగుతుంది. మంగళవారం కొయ్యలగూడెంలోని పోలవరం రోడ్‌లో ఉన్న మథర్ థెరీసా విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు కొయ్యలగూడెం మండల దివ్యాంగులు. దివ్యాం గులైన పిల్లలకు, పెద్దలకు వీల్ చైర్లు, వాకర్స్ ఇతర పరికరాలను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు ఆకుల సూర్యనారాయణ, సభ్యులు సుంకర దుర్గారావు,200మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# బాలికలలో ఆత్మస్థైర్యం కలిగించడమే కిషోరి బాలిక వికాస పథకం





**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** 11-18 సంవత్సరాల వయస్సు గల మధ్యలో బడి మానేసిన బాలికలు,అసలు చదువుకోని బాలికలలో అత్మస్థైర్యం పెంపొందించడమే కిషోరి బాలికవికాసకార్యక్రమ ఉద్దేశ్యమని, ఎంపిడిఓ కె.కిరణ్ కుమార్ అన్నారు. బాల్యవివాహాలు, కిషోరి బాలికల పై లైంగిక దాడులను ఎదుర్కొనేలా వారిని తీర్చిదిద్దడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. కొయ్యల గూడెం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన కిషోరి బాలిక వికాస కార్యక్రమంఅవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.మండల విద్యాధికారి జె.సురేష్‌బాబు మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన బాలికలలోనూ,అసలు చదువుకోని బాలికల్లోనూ అత్మ విశ్వాసం, స్వయం ఉపాధి పథకాల పట్ల అవగాహన కల్పించడానికి, ఆయా గ్రామాలలో కిషోరి బాలికల వికాస కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయి కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో అమలు పరచాలని, ఆయన కోరారు. ఈ కమిటీ సభ్యులు ప్రతీనెలా 2వ,4వశనివారాల్లో ఆయాగ్రామాల్లో సమావేశాలు నిర్వహించాలని ఆయన వివరించారు. మండల పరిషత్ ఈఓపీఆర్డి సతీష్ కూడా వేదికపై ఆశీనులయ్యారు. మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఐసిడిఎస్ ఉద్యోగులు,అంగన్‌వాడీకార్యకర్తలు, ఏఎన్ఎంలు, అన్ని గ్రామ సచివాలయ సంక్షేమ కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. యువతులలో వృత్తి విద్య పట్ల, నెలసరి ఆరోగ్య సమస్యలు విషయంలోనూ వారికి అవగాహన కల్పించడం కూడా ఈ కమిటీల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## రాధా రంగా ఛారిటబుల్ ట్రస్ట్‌చే వృద్ధులకు దుప్పట్లు ,బియ్యం పంపిణీ





**కైకలూరు,మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకల స్థానిక ట్రావెల్స్ బంగ్లా నందు ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా ఆంధ్ర తెలంగాణ రాధారంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్ళపాలెం బుజ్జి,) చిరంజీవి యువత అధ్యక్షులు కలిదిండి మండలం జడ్డు సుబ్రహ్మణ్యం జడ్పిటిసి అబ్బాయి ఏసుబాబు పుష్పగుచ్ఛం ఇచ్చి కామినేని శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చదువుకునే పిల్లలకు 100 నోట్ బుక్స్ 100 పెన్నులు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌కి అందించారు.

ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని శ్రీ అభయాంజనేయ స్వామిఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం కాళ్లపాలెం బుజ్జి ఆధ్వర్యంలో కామినేని వృద్ధులకు 150 దుప్పట్లు, పారిశుధ్య కార్మికులక కుటుంబలకు ప్రతి కుటుంబనికి 5 కేజీలు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది సీనియర్ బీజేపీ నాయకులు చిట్టూరి రవీంద్ర, జనసేన నాయకులు నల్లగొపుల చలపతి రావు,రాష్ట్రనాయి బ్రమ్మణ డెరెక్టర్ లంక రత్నారావు, ప్రెసిడెంట్ సనా మినా సరస్వతి, మండల చిరంజీవి, జడ్డు సుబ్రహ్మణ్యం,అందుగాల లాలు,చేతన్య, స్వాతి, ఇసర్ల శ్రీను, జ్యోతి, చిన్న, జనసేన నాయకులు, మధు.అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ఉపాధి కొరకు దరఖాస్తు చెయ్యండి

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉచిత శిక్షణ ,ఉపాధి కోసం విద్యార్థులు దరఖాస్తూ చేసుకోవాలని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి తెలిపారు. ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగానికి కావలసిన కోర్సును మూడు నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఆపైన ఉత్తీర్ణత సాధించిన 18 నుంచి 30 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈఉచిత శిక్షణను బుట్టాయిగూడెం జూనియర్ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మూడునెలల కోర్సు పూర్తికాగానే సర్టిఫికెట్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యార్హత ఆధార్ పాస్ ఫోటో తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు రామకృష్ణ ఫోన్ నెంబర్ 9652503799కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ప్రతి నెల 2వ,4వ శనివారాల్లో కిశోర బాలికా వికాసం నిర్వహించాలి





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో కిశోర బాలికా వికాసం కార్యక్రమాన్ని ప్రతి నెల రెండవ, నాల్గవ శనివారాల్లో అంగనవాడీ కేంద్రాలు వేదికగా నిర్వహించాలని సదరు కమిటీలకు భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కిశోర్ బాలిక వికాసం కార్యక్రమం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామస్థాయి కమిటీలకు ప్రాతినిధ్యం వహించే కన్వీనర్ గ్రామ పంచాయతీకి చెందిన మహిళా సంరక్షణ అధికారితో పాటు సభ్యులుగా వ్యవహరించే సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, ఎఎన్ఎం, ప్రాథమిక పాఠశాలఉపాధ్యాయులు ఒకరు,కార్యకర్త అంగన్వాడీ కేంద్రానికి చెందిన కార్యకర్తలు హాజరయ్యారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్థాయిలో కార్యక్రమానికి శిక్షకులుగా ట్రైనింగ్ పొందిన భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధిఅధికారిమాట్లాడుతూ, గ్రామస్థాయి సమావేశంలో బాల్య వివాహాలు, ఫాస్కోచట్టం, స్వీయరక్షణ,వృత్తివిద్య,జీవనోపాధి అవకాశాలపై చర్చించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి సుందరి, ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి వెలుగు కార్యాలయ భీమడోలు ఎపిఎం కె. రత్నకుమారి పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ వి.కాంతి ప్రియ అన్నారు. జాతీయ లింగ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక సి.ఆర్.ఆర్ ఫార్మసీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ కాంతిప్రియ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి ఆదునిక సమాజంలో స్త్రీలు సామాజిక ఆర్థిక రంగాల్లో ఎన్నోసమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గృహ హింసల కారణంగా స్త్రీలు ఆత్మహత్య పాల్పడుతున్నారని ఆ విధానాన్ని విడనాడాలని సూచించారువీటన్నింటినీ అరికట్టేందుకు ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం మహిళల సంరక్షణ కోసం హెల్ప్ లైన్లు, అభయ వంటి రక్షణ టీంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. దీనిలో భాగంగానే స్త్రీ శక్తి నమూనా చిత్రాలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, సభ్యులు హైమావతి, శ్యామల తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### : సిపిఎం డిమాండ్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జి తెలుగు న్యూస్ విలేఖరిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టుచేసి, కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లాకమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ పార్టీ జిల్లాకార్యదర్శి ఎ.రవి నేడొక ప్రకటన విడుదల చేశారు. మీడియాద్వారా అందుతున్న సమాచారం ప్రకారం జి తెలుగు న్యూస్ చానల్ విలేఖరి గతంలో స్థానిక జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై 'పవన్ మాటపై పట్టింపు లేని ఎమ్మెల్యే వసూళ్ళకు దిగాడు' అనే వార్తను వ్రాసినందుకు ఎమ్మెల్యే అనుచరులు కొయ్యలగూడెంలో సోమవారం రాత్రి దాడి చేసినట్లు తెలుస్తుందన్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్రవిచారణ చేసి దాడికి పాల్పడినవారిని, ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దాడికి గురైన దుర్గప్రసాద్ వాదన ప్రకారం పోలవరం ఎమ్మెల్యేపై వార్త ప్రచురించినప్పటి నుండి బెదిరింపుకు పాల్పడుతున్నారని, సోమవారం రాత్రి మోటర్ సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు దారి కాచి, కారం జిమ్మి, దాడికి పాల్పడ్డారని తెలుస్తుందని అన్నారు. విలేఖరి ప్రచురించిన వార్త అవాస్తవం అయితే దానిని ఖండించవచ్చునని, లేదా ఆ వార్తను వ్యతిరేకిస్తూ వాస్తవాలతో కూడిన మరొక వార్త ఎమ్మెల్యే నుండి ఇవ్వవచ్చునని తెలిపారు.

## ప్రజా దర్బార్‌లో ఆర్జీల స్వీకరణ



**చాట్రాయి,మేజర్‌న్యూస్:** చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు.వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 66 ఆర్జీలు వచ్చాయని ఇందులో రెవెన్యూకు 37 పెన్షన్‌కు మరికొన్ని ఆర్జీలు వచ్చాయని మండల పరిషత్ అధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించడం అందరి కర్తవ్యం

**- ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి**
**- జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం అందరి కర్తవ్యం అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ఉపయోగించు కునేలా మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత నెలలో హెల్మెట్ వినియోగంపై నిర్వహించిన తనిఖీల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా పోలీస్ శాఖలు కలసి 6 వేలకు పైగా కేసులు నమోదు చేసి రూ.14.25 లక్షలు జరిమానాలను విధించడం జరిగిందన్నారు. గుడ్ సమరటెన్స్ చట్టం ప్రమాద బాధితులను సకాలంలో కాపాడిన గుడ్ సమరిటన్స్ కింద గుర్తించబడిన వారికి సత్కరించడం జరుగుతుంద`న్నారు. విలువైన ప్రాణాలను కాపాడేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారిని గుర్తించివారికి నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుం దన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు తరచు పోలీసు, రవాణా, ఎన్ హెచ్, తదితర అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్విని ఈ సందర్భంగా ఆయన అ భినందించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బహుముఖ వ్యూహాలు అనుసరించవలసింది అన్నారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యానికి గురి చేసే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు అటువంటి సైలెన్సర్ లను తొలగించే మెకానిక్ షాపులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలకు ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ లేకుండా వచ్చేవారి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఉప రవాణా కమిషనర్ కరీమ్, ఆర్అండ్‌బి ఎస్ఈ జాన్ మోషే, డిఎంహెచ్వో ఎస్ శార్మిష్టా, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్,జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్,పలువురు జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్లు, పలువురు రవాణాశాఖ అధికారులు పోలీసు అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసిన వారిని మోసం చేసిన 'కొట్టు'

## కార్యకర్తల సమావేశంలో పలువురి ఆవేదన





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణకు వ్యతిరేకంగా తాడేపల్లిగూడెం పట్టణంలోని ఒక హోటల్లో నియోజకవర్గ ప్రజా ప్రతి నిధులు,వార్డుఇంచార్జిలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు సుమారు 300మంది సమావేశమయ్యారు. గత అయిదేళ్లలో మాజీ డిప్యూటీ సీఎం వారిని మోసం చేసారని, పార్టీ కోసం, వారిగెలుపు కోసం కష్టపడి పనిచేసిన వారిని పట్టించుకోలేదని వైసీపీ శ్రేణులు ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టామన్నారు. చివరకు అప్పులు పాలు అయ్యామని ఇంత చేసిన తమను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. అలాగే సొంత పార్టీ వారిమని కూడా లేకుండా తమ వద్ద కూడా మామూళ్లు వసూళ్లకు పాల్పడ్డారని ఇది చాలా బాధాకరమని కన్నీరుమున్నీరయ్యారు. ఇక్కడ మాజీమంత్రి ఇంచార్జిగా కొనసాగితే పార్టీకి భవిష్యత్తు ఉండదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు, మాజీ అప్పడా వైస్ చైర్మన్, జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన వడ్డీ రఘురామ్ నాయుడికి మద్దతుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మొగ్గు చూపారు. ఎన్నికలలో ఓడిపోయిన తరువాత నాయకులు పట్టించుకోకుండా వదిలేస్తే వడ్డీ రఘురామ్ తమకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారన్నారు. ప్రతీ కార్యకర్తను స్వయంగా పరామర్శించి ధైర్యం కలగచేసారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, వార్డు, గ్రామ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ములగలమ్మ, మేరీ మాతను దర్శించుకున్న మంత్రి పార్థసారధి





**ఆగిరపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి మండలంలోని సూరవరం గ్రామంలో శంకుస్థాపన అనంతరం మేరీమాత,ములగలమ్మ అమ్మవారిని మంగళవారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ములగలమ్మ అమ్మవారి మేరీమాత ఆశీస్సులు అందరిపై ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆకాంక్షించారు. సూరవరం లో వెంచివున్న శ్రీ శ్రీ శ్రీ ములగలమ్మ మరియు మేరీ మాత అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొలుసు పార్ధసారథి కార్యక్రమం రంగ రంగ వైభవంగా జరిగింది .వేద మంత్రాలతో బాజా భజంత్రీ లతో మొదటగా మంత్రికి ఘనస్వాగతం పలికిన పిదప ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంత్రిని దుశ్శాలువతో వేద పండితులు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే 'మద్దిపాటి'





**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖకు చెందిన నిర్మిత కేంద్రాన్ని సందర్శించి స్థానిక హౌసింగ్ ఏఈని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్వర్తి కేంద్రం విస్తీర్ణం విలువైన ప్రభుత్వ భూమి భవనాలను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లెపెద్ది వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలిసి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు త్వరగా ప్రదాక్షేత్రంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే వాణిజ్య విభాగ అధ్యక్షులు యిమ్మడి రత్నాజీ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించుకున్న గృహాన్ని సందర్శించారు.

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకు రత్నాజీ కుటుంబ సమేతంగా చిరుసత్కారం చేశారు.ఈ క్రమంలో మండల అధ్యక్షులు లంకసత్యనారాయణ,మాజీఎంపీపీఏపూరి దాలయ్య, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, మట్టపర్తి రూపేష్ కుమార్, చింతమనేని హనుమంతరావు, గువ్వల మావుళ్ళురావు, గంటా శ్రీనివాసరావు,కారుమంచిమురళి,మద్దిపాటి రత్నాజీ, జనసేన పార్టీ అధ్యక్షులు అంజిబాబు, మనుబోలు అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో గాయపరిచిన నిందితునికి రిమాండ్

**టి.నర్సాపురం,,మేజర్‌న్యూస్:** టి.నర్సాపురం మండలం రాజు పోతేపల్లి గ్రామానికి చెందిన నత్తా నాగరాజు అనే వ్యక్తిఈ నెల 2వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో గ్రామంలోని గ్రామ సచివాలయానికి వెళ్లి తిరిగి తన మోటార్ సైకిల్ పై వెనక్కి వస్తుండగా ఇంటి స్థలం విషయంలో పాత గొడవలను పురస్కరించుకుని అదే గ్రామానికి చెందిన గుమ్మళ్ళ స్వామి అనే అతను నాగరాజును అడ్డగించి ఆపి కత్తితో తల మీద నరికినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. బలమైన రక్తగాయం కావడంతో చింతలపూడి ప్రభుత్వాసుపత్రి నుంచి ఎమ్మెల్సీ రిపోర్టు రాగా దాని పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం 3వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు టీ నర్సాపురం ఎస్ఐ ఎం. జయబాబు ముద్దాయిని అతని ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం చింతలపూడి కోర్టుకు పంపగా రిమాండ్ విధించారు.

# దివ్యాంగులను ఆదుకోవాలి



**నరసాపురం,మేజర్ న్యూస్:** దివ్యాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గ మదర్ తెరిసా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వలందల రేవులో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవడమే కాకుండా సమర్థత కలిగిన అందరూ కూడా సహకారం అందించాలన్నారు. జనసేన నియోజకవర్గ నాయకులుపోలిశెట్టి శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకల సతీష్‌లు మాట్లాడుతూస్వచ్ఛంద సంస్థలు,ఇతరులు ఆదుకోవాలని అన్నారు.

దివ్యాంగుల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి సత్యన్, సంఘం అధ్యక్షులు బొమ్మిడి అప్పారావు పాల్గొన్నారు.